**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

**RAJADHANI VARTALU**


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 164, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 బుధవారం, 29-11-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


## 17వ రోజుకు చేరిన సహాయక చర్యలు
## 5 మీటర్ల దూరంలో సహాయక చర్యలు



**రాజధాని వార్తలు, డెస్క్:** ఉత్తరాఖండ్లో కూలిన టన్నెల్ నుంచి కార్మికులను బయటకు తీసేందుకు చేపట్టిన సహాయక చర్యలు 17వ రోజుకు చేరాయి. ఆ ప్రాంతంలో ర్యాట్ హెూల్ మైనర్లు మేన్యువల్ డ్రిల్లింగ్ ప్రక్రియ చేపట్టారు. కార్మికులకు కేవలం 5 మీటర్ల దూరంలో వారు ఉన్నట్టు తెలుస్తోంది.

ర్యాట్ హెూల్ మైనింగ్లో నైపుణ్యం కలిగి ఉన్న 24మంది సభ్యుల బృందం మేన్యువల్ డ్రిల్లింగ్ను దగ్గరుండి పర్యవేక్షిస్తోంది. అయితే ఈ ప్రక్రియకు చాలా సమయం పడుతోందని తెలుస్తోంది. శిథిలాలను తొలగిస్తూ, సురక్షితమైన మార్గాన్ని డ్రిల్ చేయడం కష్టమైన విషయమే అని సమచారం. కాగా, కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొస్తామని అధికారులు చెబుతున్నారు.

సహాయక చర్యలు జరుగుతున్న ప్రాంతంలో వర్షాలు పడే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 4 డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉందని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

కార్మికుల వద్దకు చేరుకున్న తర్వాత, వారిని బయటకు తీసుకొచ్చేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారికి హెల్మేట్లు, యూనిఫామ్లు, మాస్కు, గ్లాసెస్ ఇచ్చి బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరకాశీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికుల మానసిక ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన నెలకొన్నవిషయం తెలిసిందే. ఓ పైప్ ద్వారా ల్యాండ్ లైన్ని వారి వద్దకు పంపిస్తున్నారు.

ప్రతి రోజు ఉదయం 9-11, సాయంత్రం 5-8 గంటల వరకు వైద్యులు, అధికారులు కార్మికులతో మాట్లాడుతున్నారు.

ఉత్తరకాశీకి 30 కి.మీల దూరంలో ఉన్న సిల్క్యారా అనే ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న టన్నెల్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో 41మంది కార్మికులు చిక్కుకుపోయారు. వీరిని కాపాడేందుకు 17 రోజులుగా సహాయక చర్యలు జరుగుతున్న విషయం విదితమే.

# విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృతివనం



విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ స్మృతివనం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులపై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష.

అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మకమైనది:
ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు:

సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబంగా నిలిచే ప్రాజెక్టు ఇది:
రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇది:

ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలకపాత్ర పోషిస్తుంది:
నిర్ధేశించుకున్న గడువులోగా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను పూర్తి చేయాలి:

స్మృతివనం, విగ్రహం ప్రారంభించేనాటికి ఒక్క పని కూడా పెండింగ్లో ఉండకూడదు :

అధికారులకు సీఎం ఆదేశం

వచ్చే రిపబ్లిక్డే నాటికి పూర్తయ్యే విధంగా... పనులు చేపడుతున్నామన్న సీఎంకు తెలిపిన అధికారులు.
జనవరి 15 నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపిన అధికారులు.
జనవరి 24న ప్రారంభోత్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాన్ని సిద్ధం చేస్తామన్న అధికారులు.
కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలన్న సీఎం.
కన్వెన్షన్ సెంటర్లో మౌలిక సదుపాయాలును పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశం.
నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి : సీఎం

స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా మంచి ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలన్న సీఎం.
నడక దారి పొడవునా గ్రీనరీ ఉండేలా చూడాలని ఆదేశం.
పనులు నిర్ధేశించుకున్న గడువులోగా కచ్చితంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించిన సీఎం.
ఆ మేరకు నిరంతరం పనుల పర్యవేక్షణ జరగాలన్న సీఎం.


అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనుల పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు.
స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ కాన్సెప్ట్గా అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు.
అంబేద్కర్ విగ్రహం పీఠం ఎత్తు 81 అడుగులు.
విగ్రహం ఎత్తు 125 అడుగులు.

కృష్ణలంక ప్రాంతంలో నిర్మించిన రక్షణ గోడ పొడవునా 1.2 కిలోమీటర్ల సుందీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సీఎంకు వివరించిన అధికారులు.
పార్క్, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్టు సీఎంకు వివరించిన అధికారులు.
పనులు చురుగ్గా సాగుతున్నాయన్న అధికారులు.

## మధ్యప్రదేశ్లో షాకింగ్ ఘటన

మధ్యప్రదేశ్లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. 4వ తరగతి విద్యార్థిపై అదే క్లాస్కి చెందిన్న ముగ్గురు పిల్లలు దాడి చేశారు. జియామెట్రీ కంపాస్తో 108సార్లు పొడిచారు. ఈ ఘటనలో బాధితుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్ ఇండోర్లోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఈ నెల 24న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో జరిగింది ఈ ఘటన. నలుగురు విద్యార్థుల మధ్య గొడవ మొదలైంది. ముగ్గురు కలిసి.. కోపంతో మరో విద్యార్థిపై దాడి చేశారు. కంపాస్తో అతని శరీరాన్ని పొడుచుకుంటూ వెళ్లారు. ఈ ఘటనలో పాల్గొన్న వారందరికి 10ఏళ్లు కూడా నిండకపోవడంతో, పిల్లల్లో పెరుగుతున్న హింసాత్మక మనస్థత్వం భవిష్యత్ పై భయాందోళనకు గురచేస్తోంది. బాధిత బాలుడు ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పాడంతో ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వెళ్లింది. సీసీటీవీ కెమెరా ఫుటేజ్ ఇవ్వడానికి యంత్రాంగం సిద్ధంగా లేదు, అని బాధితుడి తండ్రి వివరించాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు బాధిత విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లి, వైద్య పరీక్షలు నిర్వహించారు. సీడబ్ల్యూసీ యాక్షన్

ఈ దాడి ఘటన సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) దృష్టికి వెళ్లింది. ఈ ఘటనపై వేగంగా దర్యాప్తు చేపట్టాలని, సత్వరమే రిపోర్టును ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. ఇంత చిన్న వయస్సులోనే ఈ బిహేవియర్ ఎక్కడి నుంచి నేర్చుకున్నారో దర్యాప్తు చేయాలని ఆదేశాలిచ్చింది. రిపోర్టు వచ్చిన తర్వాత పిల్లలను వారి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇస్తామని సీడబ్ల్యుసీ తెలిపింది. హింసాత్మక దృశ్యాలు ఉండే వీడియో గేమ్స్ ఆడటం వల్లే ఈ బిహేవియర్ వచ్చిందా? మరే ఇతరకారణాల్లో తెలుసుకుంటామని సీడబ్ల్యూసీ చైర్పర్సన్ పల్లవి పోర్వాల్ మీడియాకు తెలిపారు.




# సియం హామీలు సత్వర అమలుకు చర్యలు తీసుకోండి:సిఎస్



**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు సత్వర అమలుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సియం హామీలపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియం జిల్లాల పర్యటన సందర్భంగాను,వివిధ బహిరంగ సభల్లోను ప్రజలకు ఇచ్చిన హామీలు సహా వివిధ ప్రజా ప్రతినిధుల లేఖలకు సియం స్పందించి ఇచ్చిన హామీలు,ఇతర సందర్భాల్లోను ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలను సమీక్షించారు.మొత్తం 443 సియం హామీలకు గాను ఇప్పటికే 123 హామీలకు పైగా పరిష్కరించగా ఇంకా 224 వివిధ శాఖాధిపతులు స్థాయిలో ప్రోగ్రస్ లో ఉండగా,24 అంశాలకు సంబంధించి స్టేటస్ అప్డేట్ చేయాల్సి ఉండగా ఆర్థిక అంశాలకు సంబంధించి 72 హామీలు ఆర్ధికశాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయని సిఎస్ పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న సియం హామీలను శాఖలవారీగా ఆయన సమీక్షించారు.పెండింగ్ లో ఉన్న సియం హామీలన్నిటినీ త్వరితగతిన వేగవంతంగా అమలు చేసేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

ఈసమావేశంలో రాష్ట్ర ఆర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్,జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,టిఆర్అండ్బి కార్యదర్శి ప్రద్యుమ్న,సియంఓ కార్యదర్శి ఆర్.ముత్యాల రాజు,సిఎంఓ అదనపు కార్యదర్శి భరత్ గుప్త,గృహ నిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా పాల్గొన్నారు.అలాగే వీడియో లింక్ ద్వారా పిఆర్ అండ్ ఆర్డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,బిసి సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము,మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో - ఏపీ ఐపీఎస్

- ఎన్నికల ప్రచారంలో ఏపీ ఐపీఎస్
- వివరణ కోరిన ఈసీ

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
తెలంగాణ: తెలంగాణలోని సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న మాజీ ఐపియస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారానికి ఏపీ క్యాడర్ సీనియర్ ఐ పి యస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్ రావడం వివాదంగా మారింది. మాదిరెడ్డి ప్రతాప్ ఏపీకి చెందిన పోలీస్ వాహనాల్లో సిర్పూర్‌లో పర్యటిస్తుండటం స్థానిక మీడియాను ఆకర్షించింది. ఫోటోలు, వీడియోలు తీస్తుండటంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పోలీస్ అధికారిగా ఉన్న మాదిరెడ్డి ప్రతాప్ కుమురంభీం జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రెండు రోజులుగా మకాం వేసినట్లు పలు పార్టీల నేతలు ఆరోపించారు.

తెలంగాణ ఎన్నికల్లో బిఎస్పీ నుంచి పోటీ చేస్తున్న రేపల్లె శివప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా మాదిరెడ్డి ప్రవీణ్ ప్రచారం చేస్తున్నారంటూ ఈసీకి ఫిర్యాదు చేశారు.


బిఎస్పీ పార్టీ తరపున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారని, ఎలాంటి అధికారిక పర్యటన లేకండా మాదిరెడ్డి ప్రతాప్ సిర్పూర్‌లో మకాం వేశారని ఎన్నికల సంఘానికి రాసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిపై స్థానిక ఎస్పీని ఎన్నికల కమిషన్ వివరణ కోరినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మాదిరెడ్డి ప్రతాప్ సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉన్నట్లు జిల్లా ఎస్పీ నిర్ధారించారు.

# ఊబర్ ఉచిత సేవలు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి వెళ్లే వారికి ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ర్యాపిడో ప్రకటించింది. నగరంలోని ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవలనే సదుద్దేశంతో పోలింగ్ రోజు హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం 2600 పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఉచితంగా తీసుకెళ్లనున్నట్లు ర్యా పిడో ప్రకటించింది.

ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ ఉ పయోగించుకోవాలని సంస్థ కోరింది. ఐటి ఉ ద్యోగులు మొదలు, రూట్ తెలియని వారు, బస్సు సదుపాయం లేని వారు, సొంత వాహనాలు లేని వారు...ఇలా అనేక మంది ర్యా పిడో ను ఉపయోగించుకోవాలని ఆ సంస్థ కోరింది. నగరంలో ఫ్రీ రైడ్ నిర్ణయం ద్వారా పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని యాజమాన్యం భావిస్తోంది.
రాష్ట్రవ్యాప్తంగా 70 శాతానికిపైగా పోలింగ్ నమోదవుతుంటే గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం 55 శాతానికి పోలింగ్ మించడం లేదని, అందుకే తాము ఈ కార్యక్రమం చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. ర్యాపిడో కెప్టెన్లంతా ఈ నెల 30న ఉదయం నుంచే సిద్ధంగా ఉంటారని, ఓటర్లు రైడ్ కోరిన వెంటనే వారిని పోలింగ్ కేంద్రాల వద్ద ఉచితంగా దిగబెడతారని సంస్థ ప్రకటించింది.
రైడ్ పొందడం కోసం..

పోలింగ్ జరిగే నవంబర్ 30న ర్యాపిడో యాప్‌లో ఉచిత రైడ్ సేవల వినియోగానికి సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.




ఓటు వేయాల్సిన పోలింగ్ బూత్ ఎక్కడుందో టైప్ చేసిన తర్వాత అప్లై కూపన్ కోడ్ ఉన్న చోట Vote Now అనే వన్ టైమ్ కూపన్ కోడ్ నమోదు చేస్తే ఉచిత రైడ్ బుక్ అవుతుందని వివరించారు.

# కర్ణాటక ప్రభుత్వానికి ఈసీ నోటీసులు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చినందుకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేస్తూ ఆ రాష్ట్ర సీఎస్ కు లేఖ రాసింది.

తెలంగాణలో కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలు విడుదల చేయడం ఎన్నికల నియమావళి ఉ ల్లంఘన అవుతుందని కేంద్ర ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. ప్రకటనలు జారీ చేసిన సంబంధిత శాఖ కార్యదర్శిపై చర్యలు ఎందుకు తీసుకోరాదో కూడా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో కర్ణాటక ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వడంపై ఎలక్షన్ కమిషన్‌కు బీజేపీ ఫిర్యాదు చేసింది. ఎన్నికలను ప్రభావితం చేసేలా, ఓటర్లను ప్రలోభ పెట్టేలా కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలు ఉన్నాయని బీజేపీ ఆరోపించింది. దీనిపై స్పందించిన ఈసీ ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న కౌటింగ్ జరగనుంది. 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో పార్టీల ప్రచారాలకు తెర పడనుంది.




కర్ణాటక సమాచార, పౌరసంబంధాల శాఖ ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసు కోకూడదో వివరణ ఇవ్వాలని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ నవంబర్ 24 నుంచి 27 వరకు వరుసగా వివిధ పత్రికల్లో ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలపై బీఆర్ఎస్, బీజేపీలు ఈసీకి ఫిర్యాదు చేశాయి. ఈ ఫిర్యాదులపై ఎన్నికల సంఘం స్పందించింది.

కర్ణాటక ప్రభుత్వ ప్రకటనలు ఎన్నికల నియామవళి ఉల్లంఘన కిందకి వస్తుందని ఈసీ స్పష్టం చేసింది. అక్టోబరు 9న దీనికి సంబంధించిన ఆదేశాలను అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ ద్వారా చేరవేశామని పేర్కొంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు తెలంగాణలో ప్రకటనలు జారీ చేయరాదని కర్ణాటక ప్రభుత్వానికి స్పష్టం చేసింది.
ప్రకటనల జారీ చేయడం కోసం కర్ణాటక ప్రభుత్వం ఈసీ అనుమతి తీసుకోలేదని స్పష్టం చేసింది. ఎన్నికలు లేని రాష్ట్రాలు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇవ్వాలని భావిస్తే తప్పనిసరిగా ఈసీ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసినట్లు ఈసీ పేర్కొంది.

### అమరావతి: ఎల్లుండి (30.11.2023) సీఎం శ్రీ వైఎస్ జగన్ నంద్యాల, వైఎస్సార్ జిల్లాల పర్యటన

నంద్యాల జిల్లాలో అవుకు రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేయనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్, అనంతరం కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలలో పాల్గొననున్న ముఖ్యమంత్రి.

ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి చేరుకుంటారు, అక్కడి నుంచి అవుకు రెండవ టన్నెల్ సైట్‌కు చేరుకుని నీటిని విడుదల చేసి రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేయనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలన అనంతరం పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు, అక్కడి నుంచి కడప చేరుకుని పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలలో పాల్గొంటారు, అనంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

rajadhanivartalu.com







# తాటిపాక బహిరంగ సభలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా**
**రాజోలు నియోజకవర్గం**
**తాటిపాక బహిరంగ సభలో నారా లోకేష్ ప్రసంగం...**

● యువగళం,మనగళం,ప్రజాబలం.

● సంక్షోభాలు, పోరాటాలు టిడిపి కి కొత్త కాదు. ఎన్టీఆర్ గారి దగ్గర నుండి చంద్రబాబు గారి వరకూ అనేక సంక్షోభాలు ఎదుర్కొన్నారు.

● కష్టాలకు ఎదురునిలబడి పోరాడే దమ్ము మనకి ఉంది.0

● భయం మన బయోడేటాలో లేదు.

● యుద్ధం మొదలైంది. సైకో జగన్ కి ఎక్స్ పైరీ డేట్ ఫిక్స్ అయ్యింది.

● మూడే నెలలు, మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి ప్యాకప్.

● ముందుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెబుతున్నాను. మీరంతా నన్ను పెద్ద మనస్సుతో క్షమించాలి.

● యువగళం పాదయాత్ర కు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలి.

● ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27 న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను.

● 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చెయ్యాలని నిర్ణయించుకొని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించాను.

● యువగళానికి బ్రేకులు లేవు, వీక్ ఆఫ్ లేదు, శనివారం, ఆదివారం లేదు.

● 209 రోజుల పాటు ప్రజల్లో ఉన్నా.

● 10 ఉమ్మడి జిల్లాల పరిధిలో 2853 కిలోమీటర్లు పాదయాత్ర చేసాను.

● రైతులు, యువత, మహిళలు, ముస్లింలు, బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, వ్యాపారులు, ఐటి ప్రొఫెషనల్స్, భవన నిర్మాణకార్మికులు, న్యాయవాదులు, రవాణారంగ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, ఆర్ఎంపిలతో అనేక ముఖాముఖీ సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నాను. టిడిపి- జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చాను.

● ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చాను.

● వైసిపి నాయకుల అవినీతి ని భయటపెట్టాను. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ చేస్తున్న దోపిడీ భయటపెట్టాను.

● యువగళం ప్రజాగళం గా మారింది.

● నేను పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుండే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్ లు వేసాడు.

● పోలీసుల్ని పంపాడు, పిల్ల సైకోలను పంపాడు. అయినా మనం తగ్గేదేలేదు అన్నాం. నా మైక్ లాక్కున్నారు ...అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదు. ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్ర.

● వాలంటీర్ల మీద కేసులు పెట్టాడు, నాయకుల మీద కేసులు పెట్టాడు, నా మీద కేసులు పెట్టాడు అయినా యువగళం ఆగలేదు.

● ఆఖరికి మన రాముడు చంద్రబాబు గారిని అరెస్ట్ చేసి యువగళం పాదయాత్ర ఆపాడు ఈ సైకో జగన్.

● చంద్రబాబు గారిని చూస్తే సైకోకి భయం. అందుకే అక్రమంగా అరెస్ట్ చేసాడు.

● సొంత అమ్మని చూసినా, సొంత చెల్లిని చూసినా సైకో జగన్ కి భయమే.

● సైకో అని ఎందుకు అంటున్నానో మీ అందరికీ క్లారిటీ ఉండాలి.

● చంద్రబాబు గారి పై ఎన్ని అక్రమ కేసులు పెట్టాడో మీరే చూసారు. స్కిల్ డెవెలప్మెంట్ కేసు, ఫైబర్ గ్రిడ్ కేసు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఇసుక కేసు, లిక్కర్ కేసు... త్వరలో అన్నా క్యాంటిన్ కేసు అంట. పేదలకు ఉచితంగా అన్నం పెట్టడం వలన రాష్ట్ర ఖజానా కి నష్టం వచ్చింది అని కేసు పెడతాడు అట.

● స్కిల్ కేసు లో ముందు 3 వేల కోట్ల అవినీతి అన్నారు, ఆ తరువాత తూచ్ 370 కోట్లే అన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు. అవి కూడా పార్టీ అకౌంట్ లోకి వచ్చాయి అంటున్నారు. అరేయ్ ఫూల్స్ అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుము.

● 53 రోజులు చంద్రబాబు గారిని జైల్లో బంధించారు. న్యాయానికి సంకెళ్లు వేసారు. ఒక్క ఆధారం అయినా చూపించారా? ఒక్క రూపాయి అవినీతి జరిగినట్టు రుజువు చెయ్యగలిగారా?

● వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబు గారిని 53 రోజులు జైల్లో పెట్టి సైకో జగన్ ఆనందం పొందాడు.

● హైకోర్టు లో నిజం గెలిచింది. బెయిల్ ఇస్తూ ఇచ్చిన ఆర్డర్ కాపీ చదివిన ఎవరికైనా జగన్ వ్యవస్థల్ని ఎలా నాశనం చేసాడో అర్థం అయ్యింది.

● నా పై కూడా అనేక కేసులు పెట్టారు, సిఐడి విచారణకు పిలిచారు. ధైర్యంగా వెళ్లాను. ఎం పీక్కుంటారో పీక్కోమని చెప్పాను. ఒ తప్పు చేస్తే చంద్రబాబు గారే నన్ను వదిలిపెట్టరు.

● ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నా భార్య బ్రాహ్మణి పై కూడా కేసులు పెడతాం అరెస్ట్ చేస్తాం అని మంత్రులు మాట్లాడారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాది.

● సైకో మా కుటుంబం పై కక్ష పెంచుకున్నాడు.

● సైకో బెదిరింపులకు, ఉడత ఊపులకు మేము భయపడలేదు.

● దేవాలయం లాంటి పార్టీ కార్యాలయం పై దాడి చేసాడు, మన రాముడు చంద్రబాబు గారి ఇంటి పై దాడి చేసాడు, మన నాయకుల్ని, కార్యకర్తల్ని చంపాడు, కేసులు పెట్టాడు, పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్రంలో అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు.అయినా మన పోరాటం ఆగలేదు.

● ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నాం.

● ఒక పక్క నా యువగళం, మరోపక్క మన రాముడు చంద్రబాబు గారి భవిష్యత్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్ర తో సైకో భయంతో వణికిపోయాడు.

● ఈ మూడు కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు పెట్టాడు.

● 53 రోజుల పాటు ప్రజా పోరాటం జరిగింది.

● చంద్రబాబు గారి గొప్పతనం ప్రపంచం అంతా తెలిసింది.

● గ్రామ స్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబు గారికి మద్దత్తుగా ఉద్యమాలు జరిగాయి. ఒ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు, దేశంలో ఉన్న అనేక నేతలు చంద్రబాబు గారికి మద్దతు ఇచ్చారు.

● చంద్రబాబు గారు కుటుంబం, కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజల్ని ప్రేమించారు.

● ఆయనకి అండగా నిలబడటమే కాకుండా ఆయన చేసిన గొప్ప పనులు ఇప్పటి యువతకు తెలిసేలా చేసారు.

● ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యి నిజాన్ని గెలిపించిన అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

● ఏ తప్పూ చేయని మమ్మల్నే కేసులు పెట్టి జైల్లో పెట్టే పరిస్థితి వస్తే 38 కేసులు, 43 వేల కోట్ల ప్రజాధనం దొబ్బిన పిచ్చోడిని ఎం చెయ్యాలి.

● ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మాఫియా డాన్ గా మారిన పిచ్చోడు మూడు నెలల్లో పర్మినెంట్ గా జైలుకి పోవడం ఖాయం.

● ఈ వైసిపి నేతలు ఎక్కడికి పోతారు, మంత్రులు ఎక్కడికి పోతారు రేపు అవినీతి కి పాల్పడిన టోటల్ వైసిపి ఇన్ జైల్.

● జైలర్ ఎవరో తెలుసా... చంద్రబాబు గారు. మీ తాట తీస్తారు. ఇది ఖాయం రాసిపెట్టుకోండి.

● చలి కాలంలో ఫ్యాన్ కి ఉక్కపోత మొదలైంది. మూడు నెలల్లో ఫ్యాన్ మాడిపోవడం ఖాయం.

● సైకో పనైపోయింది. ఆ విషయం అతనికి అర్థం అయ్యింది.

● ఈ మధ్య కాలంలో దాదాపు పది కార్యక్రమాలు ప్రారంభించాడు. దేనికి ప్రజల నుండి స్పందన లేదు.

● గడప గడప కి వైసిపి అని బయలుదేరితే ప్రజలు ఉతికి ఆరేసారు, సైకో మా నమ్మకం అని కార్యక్రమం మొదలు పెడితే మాకొద్దీ సైకో అన్నారు,సైకో మా భవిష్యత్తు అంటూ స్టిక్కర్లు అంటిస్తే పీకి డ్రైనేజ్ లో పడేసారు, సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సు మంది.. పిచ్చోడి హయాంలో జరిగిన సామాజిక అన్యాయం గురించి బీసీ, ఎస్సి, ఎస్టీలు నిలదీశారు.

● ఇప్పుడు ఇంకో కొత్త కార్యక్రమం వై ఏపీ నీడ్స్ సైకో అని కార్యక్రమం మొదలు ప్రజలు వీ హేట్ సైకో అని అంటున్నారు.

● మీ అందరికీ ఒక చిన్న క్విజ్ పెడతాను సైకో ఓడిపోయిన తరువాత ఎక్కడ ఉంటాడు?

● 1) హైదరాబాద్ ప్యాలస్ 2) బెంగుళూరు ప్యాలస్ 3) తాడేపల్లి ప్యాలస్ 4) లండన్ పిచ్చాసుపత్రి.

● సైకో పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అంటాడు.

● జరుగుతుంది పేదలకు, దోపిడీ దారులకు మధ్య యుద్ధం.

● దోపిడీదారు 450 కోట్లతో విశాఖపట్నం లో రుషికొండ ని కొట్టేసి మరీ ప్యాలస్ కట్టుకున్నాడు.

● ఊరికో ప్యాలస్ ఉంది. ఏది 500 కోట్లకు తక్కువ లేదు ఈయన పేదవాడు అంట.

● ఈ దోపిడీదారు పేదలకు కట్టిన ఇళ్లు ఎన్నో తెలుసా పూర్తి అవ్వనవి కూడా లెక్కేస్తే 450 కూడా ఉండవు.

● ఈ దోపిడీదారు పేదలకు కట్టే ఇళ్లు చిన్నపిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడిపోతాయి.

● పిచ్చోడి పాలనలో జరిగిన సామాజిక అన్యాయం గురించి తలచుకుంటే బాధేస్తుంది.

● అమర్నాథ్ గౌడ్ లాంటి బీసీ బిడ్డలను ఎంత కిరాతకంగా చంపారో గుర్తుపెట్టుకోండి.

● డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డాక్టర్ అనితా రాణి, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, వర ప్రసాద్, చీరాల లో కిరణ్, చిత్తూరు లో ఓం ప్రతాప్, ఇప్పుడు కొవ్వూరు లో మహేంద్ర ఎంత మంది ఎస్సి బిడ్డల ప్రాణాలు తీసాడో గుర్తుపెట్టుకోండి.

● అబ్దుల్ సలాం, మిస్బా, హాజీరా బీ ఎంత మంది మైనార్టీ బిడ్డల ప్రాణాలు తీసాడో గుర్తుపెట్టుకోండి.

● జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా.

● జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్.

● బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది.

● అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

● జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను.

● అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్.

● 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్.

● జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు.

● సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

● 2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. చంద్రబాబుగారు , పవన్ కళ్యాణ్ గారు కలిసి మహాశక్తి ప్రకటించారు.

● మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

● జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు.

● జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు.

● యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.

● నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

● జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పాలన లో క్రాప్ హాలిడే, అక్వా హాలిడే చూస్తున్నాం.

● జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2.

● రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది.

● రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

● జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు.

● పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు.

● పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యధాతథంగా ఇస్తాం.

● బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం.

● 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. ఇదేనా జగన్ దళితులకు ఇచ్చే గౌరవం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

● జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు.

● పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు.

● పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యధాతథంగా ఇస్తాం.

● తూర్పుగోదావరి జిల్లా అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా ఈ పచ్చదనం, గోదావరి చూసి ఇక్కడే ఉండిపోవాలి అనిపిస్తుంది.

● తూర్పుగోదావరి జిల్లా ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్.

● అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఉన్న పుణ్యభూమి రాజోలు.

● ప్రముఖ పర్యాటక కేంద్రం రాజోలు.

● మంగళంపల్లి బాల మురళీ కృష్ణ , బయ్యా సూర్య నారాయణ మూర్తి, పట్టి కామమ్మ లాంటి గొప్ప వ్యక్తులు పుట్టిన గడ్డ రాజోలు.

● ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి అనేక హామీలు ఇచ్చాడు.

● ఎన్నికల ముందు సఖినేటిపల్లి %--% నరసాపురం మధ్య గోదావరిపై వంతెన నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి... పదవీకాలం ముగుస్తున్నా ఆ వంతెన పనులు మొదలు పెట్టలేదు.

● వరద సమయంలో ఈ ప్రాంతానికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏటిగట్లను పటిష్ట పరుస్తానని ప్రజలకు వాగ్దానం చేసి, ఇప్పటివరకు పనులు మొదలు పెట్టలేదు.

● రాజోలు శివారు మేకలపాలెంలో వరదల సమయంలో 180 కుటుంబాలవారికి పట్టాలిచ్చి, ఇళ్లు నిర్మిస్తామని జగన్ హామీ ఇవ్వగా, ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదు.

● నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రథాన్ని దగ్ధం చేసిన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. ఆలయ అభివృద్ధి కోసం రూ. 14 కోట్లు కేటాయిస్తానని జగన్ 2021లో ప్రకటించగా, ఇప్పటివరకు ఒక్కరూపాయి ఖర్చుచేయలేదు.

● ఇక్కడ జనసేన శాసనసభ్యుడిగా ఎన్నికైన రాపాక వరప్రసాద్ గారు వెన్నుపోటు పొడిచి వైసిపి లో చేసి రాజోలు ని అవినీతికి అడ్డాగా మార్చేసారు. మలికిపురం మండలం కత్తిమండలో 5ఎకరాల సువిశాల విస్తీర్ణంలో సుమారు రూ.2కోట్లతో అధునాతన భవనాన్ని నిర్మించుకున్నారు. ఆ ఇంటికి రోడ్డుకోసం రూ.20లక్షల ఎంపిలాడ్స్ ను వినియోగించారు.

● చింతలమోరి సముద్రతీరంలో పేదలకు చెందిన 15ఎకరాలకు పైగా భూములను ఆక్రమించారు. గతంలో దిండి ఇసుకరీచ్ ను ఎమ్మెల్యే కుమారుడు వెంకట్రావు నిర్వహించారు. అంతర్వేది నుండి కరవాక వరకు గల సుమారు 10 గ్రామాలలో ఎంతో విలువైన ఖనిజ సంపదను ఇసుక రాంపుల ద్వారా అధికారపార్టీ నాయకులు అడ్డగోలుగా దోచేస్తున్నారు.

● అంగన్ వాడీ, విద్యుత్ శాఖలో ఆపరేటర్ పోస్టులకు రూ.50వేల నుంచి రూ.5 లక్షలు వసూలు చేశారు.

● రాజోలు నియోజకవర్గ పరిధిలో సముద్రతీర ప్రాంతంలో 22చదరపు కి.మీ.ల పరిధిలో నిరుపేద దళితులు, మత్స్యకారులకు చెందిన భూములను ఎవిఆర్ ఆయిల్స్ పేరిట కొల్లగొట్టేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కేసనపల్లి, బట్టేలంక ప్రాంతంలో ఎస్సీ సొసైటీ భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా, అక్కడి దళితులు ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు ప్యాలస్ బ్రోకర్ సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో అత్యంత విలువైన తీర ప్రాంత భూములను కొట్టేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

● సెంటుపట్టాపేరుతో పేదలకు ఇచ్చిన ఉచిత ఇంటి స్థలాలు తక్కువ రేటుకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి మూడురెట్లు అధికంగా అమ్మి వైసిపి నేతలు భారీ అవినీతికి పాల్పడ్డారు. ఈ స్థలాలు నదీ పరివాహక ప్రాంతం, చెరువులు, స్మశానాలు, పల్లపు ప్రాంతాల్లో ఇవ్వడంతో పేదలు ఇల్లు కట్టుకుని పరిస్థితి లేదు.

● దాతలు ఇచ్చిన స్థలంలో దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన మల్కిపురం కళాశాల భూములపై అధికారపార్టీనేతల కన్నుపడింది. కళాశాలలో ఉన్న లెక్చరర్లను ఒక్కొక్కరిగా బదిలీచేసి మూసివేతకు ప్రయత్నిస్తున్నారు. మల్కిపురం కళాశాల ఆస్తుల విలువ ప్రస్తుత మార్కెట్ ప్రకారం సుమారు రూ. 500 కోట్లవరకు ఉంది.

● గోదావరి నది చెంతనే ఉన్నా రాజోలు నియోజకవర్గంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉంది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు రక్షిత నీరు అందడం లేదు. టిడిపి- జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సురక్షిత తాగునీరు అందిస్తాం.

● సముద్రం ముందుకు వచ్చి, పచ్చటి కొబ్బరి చెట్లు ఉప్పు నీటి ప్రవాహం కారణంగా వందలాది ఎకరాలలో కొబ్బరి చెట్లు సర్వనాశనమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొబ్బరి రైతులను ఆదుకుంటాం.

● నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట కాలువల్లో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వలన రైతులకు ప్రధాన సమస్యగా ఉంది. పంట కాలువలు శుభ్రం చేయిస్తాం.

● నియోజకవర్గంలో ప్రధానంగా ఆక్వా రైతుల చెరువులకు ఇస్తున్న కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచటం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున ఆక్వా సాగు చేస్తున్న రైతులకు యూనిట్ జోన్లతో సంబంధం లేకుండా యూనిట్ రూ.1.50 కే విద్యుత్ ను అందిస్తాం.

● రాజోలు ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు, సరైన వైద్య సదుపాయాలు లేక ఇక్కడ ప్రజలు అమలాపురం గానీ, కాకినాడ గానీ వెళ్లాల్సి వస్తోంది. స్థానికంగా పేదలకు వైద్యం అందే పరిస్థితులు లేవు.

● గత తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు రూ.1500 కోట్లతో అభివృద్ధి చేసారు. నియోకజకవర్గానికి రక్షితనీరు అందించేందుకు రూ.100 కోట్ల మంచినీటి పథకాన్నిమంజూరుచేయించారు. వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని మూలనబెట్టింది. భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తిచేసి, ప్రతిఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.

● నియోజకవర్గంలో డ్రైనేజి వ్యవస్థను ఆధునీకరించి రైతుల కష్టాలను తొలగిస్తాం. నియోజకవర్గంలో 3 మండలాలకు సంబంధించిన రైతులకు ప్రధాన సమస్యగా ఉన్న శంకరగుప్తం మేజర్ డ్రెయిన్14 కి.మీ.ల మేర డ్రెడ్జింగ్ పనులు నిర్వహించాల్సి ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులు చేపట్టి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

● రాజోలు ఏరియా హాస్పిటల్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, డాక్టర్లను నియమించి స్థానికప్రజలకు ఇక్కడే వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటాం.

● తూర్పుగోదావరి జిల్లా నుండి ఐదుగురు మంత్రులు అయ్యారు. కానీ జిల్లాకి చేసింది సున్నా. ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేసారు. ఇంకో మంత్రి ఖజానా కు కన్నం వేస్తే ఉద్యోగం పోయింది. మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదు.

● తూర్పుగోదావరి జిల్లా లో జగన్ గుంతల పథకం తో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే తారు రోడ్డు కాకుండా మేజర్ రోడ్లు సిమెంట్ రోడ్లు వేస్తాం.

● తూర్పుగోదావరి జిల్లా లో వరి, ఆక్వా, కొబ్బరి రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి ఖర్చు తగ్గించి గిట్టుబాటు ధర వచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

● మత్స్యకారులకు ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దు చేసాడు. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే మత్స్యకారులను ఆదుకుంటాం.

● రాజారెడ్డి రాజ్యాంగం పనైపోయింది... అంబేద్కర్ గారి రాజ్యాంగం కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉంది.

● 80 ఏళ్ల కార్యకర్త కూడా బెదిరింపులకు భయపడకుండా తొడకొట్టి సవాల్ చేస్తారు. దట్ ఈజ్ టిడిపి పవర్.

● మూడు నెలలు ఓపిక పట్టండి టిడిపి కార్యకర్తల్ని వేధించిన వైసిపి వారికి వడ్డీ తో సహా చెల్లిస్తా. రాజోలు లో ఉన్నా రష్యా పారిపోయినా తీసుకొచ్చి లోపలేస్తా.

● సైకో పాలన పోతుంది...సైకిల్ పాలన వస్తుంది.

rajadhanivartalu.com 9440662699

**S RICE TRADERS**
**Vijayawada**
**9849741984**

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

• విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

• యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

• ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

• యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

• కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

• అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

• చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

• డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

• శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

• రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

• వీడియో షూటింగ్
హరీష్
9666643567

• యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

• గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

• మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

• ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

• జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

• ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

• ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

• ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

• చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

• ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

• ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

• యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు
001-2489965595

• శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

• పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

• ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

• సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

• ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

• డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

• నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

• అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

• ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

• రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

• కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

• జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

• శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

• జ్ఞానందం
ఐనవోలు చర్చ్
8790878542

• Centuriaon University
Rollavaka , AP
9840015963

• NOVOTEL
VIJAYAWADA
0866-6688999

• Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

• అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

• SPRITS Colleges
Kadapa
9848664650

• Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

• Bismilla Biryani Point
Tadepalli
6300096288

• VIVA School
Nambur
0866 668 8999

• K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

• Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

• Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

• Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

• Hotel Ilapuram
Vijayawada
0866-2575251

• IVY Overseas
Vijayawada
73375 55680

• AICA Events
9133133688

• Lemontree Premier
Vijayawada
0866-6919999

• Manipal Hospitals
Vijayawada
0866-2469700

• Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

• REDEFINE HR
CHENNAI
9440 63553

• Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

• Rushad Opticals
Mangalagiri
99667 87654

• Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan